మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD | తెలుగు దిన పత్రిక | RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | శనివారం | 16-08-2025 | సంపుటి : 14 | సంచిక :71 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Saturday | 16-08-2025 | Volume :14 | Issue:71 | Pages:8 | Cost : 3 |


**విలేకరులు కావలెను**

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలుకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

# బనకచర్లపై రాజీ లేదు



హైదరాబాద్, ఆగస్టు 15: నిర్వహిస్తోన్న హైదరాబాద్ ప్రాపర్టీ షో ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రసంగం చేశారు. అపోహలు, అనుమానాలను దాటుకుకుని రాష్ట్ర అభివృద్ధిలో ప్రణాళికలతో ముందుకు వెళుతున్నామని సీఎం చెప్పారు. అపోహలు సృష్టించడం ద్వారా అభివృద్ధిని అడ్డుకోవాలనుకునేవారికి కనువిప్పు కలిగించేలా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందిస్తున్నానని సీఎం తెలిపారు. ప్రభుత్వం పాలసీ, కన్‌స్ట్రక్షన్ రెండూ.. రాష్ట్ర అభివృద్ధికి గ్రోత్ ఇంజన్స్ లాంటివి అని సీఎం అన్నారు. పాలకులు మారినా పాలసీ పెరాలసిస్ లేకుండా చూడటం వల్లే మనం ప్రపంచంతో పోటీ పడగలుగుతున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 'నాయకుల మధ్య ఉన్న భిన్నాభిప్రాయాలు కొంతకాలం అనుమానాలు, అపోహలకు తావిస్తుంది. పారదర్శక పాలసీలతో పెట్టుబడులను ఆహ్వానిస్తున్నాం. పెట్టుబడులకు రక్షణ కల్పించడమేకాదు.. లాభాలు వచ్చేలా ప్రోత్సహించే బాధ్యత మా ప్రభుత్వానిది.. మాది. రాజకీయ నాయకులు సృష్టించే అపోహాలకు మీరు ఊతం ఇస్తే నష్టపోయేది మీరే. అలాంటి అపోహలను తొలగించడానికే ఇక్కడికి వచ్చా. ఇతర దేశాల ప్రతినిధులను ఇక్కడ పెట్టుబడులకు ఆహ్వానించే మేము%ొ% ఇక్కడే ఉన్న మిమ్మల్ని ఎందుకు వదులుకుంటాం?' అని సీఎం రేవంత్ రియల్ ఎస్టేట్ రంగ ప్రముఖుల్ని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. పెట్టుబడుల విషయంలో మీకే మా మొదటి ప్రాధాన్యత అని క్రెడయ్ నిర్వాహకుల్ని ఉద్దేశించి ప్రసంగించిన సీఎం రేవంత్ రెడ్డి.. 'నేను సగటు మధ్యతరగతి ఆలోచనలు ఉన్న ముఖ్యమంత్రిని. కొల్లగొట్టి విదేశాలకు తరలించుకుపోవాలన్న విశాల దృక్పథం ఉన్న వాడిని కాదు. సమాజ శ్రేయస్సు కోసమే నేను ఆలోచిస్తా..అందుకే మీరు అడిగిన కొన్నింటికి నేను అంగీకరించకపోవచ్చు.. నేను ఎప్పటికీ మీకు ఆ రకంగా సహకరించను.. పారదర్శక విధానంలో ప్రజలకు ఉపయోగపడేలా అభివృద్ధికి సహకరించేందుకు నాకు అభ్యంతరం లేదు.' సీఎం క్లారిటీ ఇచ్చారు.

## నాగాలాండ్ గవర్నర్ గణేశన్ కన్నుమూత



చెన్నై: నాగాలాండ్ గవర్నర్ గణేశన్ (%ూ +ుఅవయుఅ%) కన్నుమూశారు. ఆయన వయసు 80 సంవత్సరాలు. చెన్నైలోని ఒక ప్రైవేటు ఆసుపత్రి ఐసీయూలో చికిత్స

2లో

### రాహుల్ ప్రాతినిధ్యం వహిస్తున్న రాయ్ బరేలీలో

# 71,977 దొంగ ఓట్లు

హైదరాబాద్, ఆగస్టు 15 కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్‌గాంధీ ప్రాతినిధ్యం వహిస్తున్న రాయబరేలీ నియోజకవర్గంలో 71,977 దొంగ ఓట్లు ఉన్నట్లు తేలిందని బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు తెలిపారు. "రాయ్‌బరేలీలో 2లక్షల ఓట్లపై మాకు అనుమానం ఉంది. మా కార్యకర్తలతో వెరిఫికేషన్ చేయిస్తే 71,977 ఇళ్ల చిరునామాలు నకిలీవని తేలింది. అందుకే రాహుల్ ఎన్నికను రద్దు చేయాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరబోతున్నాం" అని చెప్పారు. ఈవీఎంలపై విశ్వాసం లేకుంటే వెంటనే రాజీనామా చేసి బ్యాలెట్ పేపర్‌తో ఎన్నికకు వెళ్లాలని రాహుల్‌ను సవాల్ చేశారు. "నేను ప్రాతినిధ్యం వహిస్తున్న మెదక్ పార్లమెంటులో కూడా దొంగ ఓట్లు ఉన్నాయి. సదాశివపేట, ఇస్నాపూర్, ఐలాపూర్ ప్రాంతాల్లో సుమారు వెయ్యి దొంగ ఓట్లను గుర్తించాం. వయనాడ్‌లో ఒకే వర్గానికి చెందిన 93,499 మంది ఓట్లతో ప్రియాంక గాంధీ గెలిచారు.మమతా బెనర్జీ, డింపుల్, అఖిలేశ్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాలపైన కూడా అనుమానంగా ఉంది. రాహుల్ గాంధీకి ఇవి ఎందుకు కనిపించడం లేదు" అని ప్రశ్నించారు. గురువారం రఘునందన్‌రావు మీడియాతో మాట్లాడారు. "ఈ దేశంలో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నటువంటి వ్యక్తికి దేశంలోని ఏ వ్యవస్థపైనా నమ్మకం లేకపోవడం బాధాకరం. రాజీవ్ గాంధీ 1989లో కాంగ్రెస్ ఓటమి తర్వాత బ్యాలెట్ పేపర్లు మంచివి కావని,



2లో

# ఈసీని మేనేజ్ చేస్తే..

## అన్ని సీట్లే ఎందుకు వస్తాయి



హైదరాబాద్, ఆగస్టు 15: తెలంగాణలో తిరంగా ర్యాలీలు ఘనంగా నిర్వహించారని కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు. ఈ ర్యాలీలో విద్యార్థులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారని చెప్పారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం మూర?త్వంతో జెండాలు ఎగురవేయనీయ లేదని ఆయన మండిపడ్డారు. శుక్రవారం హైదరాబాద్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ విలేకర్లతో మాట్లాడుతూ.. ప్రధాని మోదీ వచ్చిన తరువాత ప్రతి ఒక్కరూ జెండా ఎగురవేసే కార్యక్రమాన్ని చేపట్టారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం ప్రధాని మోదీ ఆలోచన అని పేర్కొన్నారు. మోదీ పాలనకు ముందు పరిస్థితి.. ఆ తర్వాత ఏమిటనేది ప్రజలు చూస్తున్నారని చెప్పారు. అవినీతి రహిత పాలన అందిస్తున్నారంటూ ప్రధాని మోదీపై ప్రశంసల వర్షం కురిపించారు. రెండు రాజ్యాంగాలు అవసరం లేదంటూ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ పోరాటం చేశారని వివరించారు.ఓట్లు గల్లంతు విషయంలో ఎన్నికల సంఘానికి, బీజేపీకి, ప్రధాని మోదీకి ఏం సంబంధమంటూ ఆయన ప్రశ్నించారు దీనిపై ఫిర్యాదు చేస్తే.. ఈసీ చర్యలు తీసుకుంటుందన్నారు. ఎన్నికల సంఘాన్ని తాము మేనేజ్ చేసేలా ఉంటే 240 ఎంపీ సీట్లకు ఎందుకు పరిమితమవుతామంటూ ప్రతిపక్షాలను బండి సంజయ్ సూటిగా ప్రశ్నించారు. హైదరాబాద్ ఓల్డ్ సిటీలో ఒక్క ఇంట్లోనే 300 ఓట్లు ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే కాంగ్రెస్ వాళ్లు 60 ఏళ్ళు దేశాన్ని దోచుకున్నారని.. దీనిపై తాము మీరు రిగ్గింగ్ చేశారని ఎప్పుడైనా అన్నామా అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ వ్యవహారంతో కాంగ్రెస్ పార్టీ కుక్కలు చింపిన విస్తరి అయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీహార్‌లో మీ పార్టీని నమ్మరని.. అక్కడ గెలిచేది బీజేపీనే అంటూ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వానికి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఇక మార్వాడీలు గో బ్యాక్ అనేది కొంతమంది కమ్యునిస్టులు, కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలతో కలిసి నేతలు ఆడుతున్న నాటకమని ఆయన అభివర్ణించారు. గుజరాతీలు, మార్వాడీలు సంపద దోచుకునేందుకు రాలేదన్నారు. వారు వ్యాపారాలు చేసుకుని రాష్ట్ర సంపదను పెంచేందుకు వస్తున్నారని వివరించారు. దమ్ముంటే నగరంలో అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాల గురించి మాట్లాడాలంటూ రాజకీయ పార్టీలకు ఆయన సవాల్ విసిరారు. వాళ్ళ వల్లే బాంబు పేలుళ్లు జరుగుతున్నాయని ఆరోపించారు. మైనారిటీలు.. అన్ని వృత్తులలోని బీసీల పొట్ట కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్వాడీలు ఎవరి ఉత్పత్తులు దోచుకోవడం లేదని పేర్కొన్నారు. ఇది ఒక కుట్ర అని ఆయన అన్నారు. హిందూ సమాజం జాగృతం అవుతుందని.. ఆ క్రమంలో రోహింగ్యా లు గో బ్యాక్ అని తాము అంటామని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు.





# బీఆర్ఎస్ నేతలకు కేసీఆర్ పిలుపు.

## ఎర్రవల్లి ఫాంహౌస్‌కు కేటీఆర్, హరీశ్ సహా ముఖ్య నేతలు



హైదరాబాద్, ఆగస్టు 15 : బీఆర్ఎస్ కీలక నేతలు అధినేత కేసీఆర్ పిలుపు మేరకు ఎర్రవల్లి ఫాంహౌస్‌కు క్యూకడుతున్నారు. కేటీఆర్, హరీశ్ సహా ముఖ్య నేతలు ఇప్పటికే ఎర్రవల్లి ఫాంహౌస్ కు బయల్దేరినట్టు సమాచారం. మరికాసేపట్లో జరిగే భేటీలో పలు అంశాలు చర్చించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కేసీఆర్ ప్రణాళికలు ఈ సమావేశంలో కీలక భూమిక పోషించే అవకాశం కనిపిస్తోంది. అటు అసెంబ్లీ సమావేశాలు, కాళేశ్వరం రిపోర్ట్ తదితర పరిణామాలపై కూడా చర్చించే అవకాశం ఉంది.ఇక, ఇటీవలి కాలంలో బీఆర్ఎస్ పార్టీపై జరుగుతున్న వ్యతిరేక ప్రచారం మీద ఈ సమావేశంలో ప్రధానంగా దృష్టి సారించే అవకాశం కనిపిస్తోంది. గత ప్రభుత్వం లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం కూలిపోయిందని స్వాంత్ర్య దినోత్సవ ప్రసంగంలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపైనా ఈ సమావేశంలో చర్చకు వచ్చే అవకాశం ఉంది.

## నాగాలాండ్ గవర్నర్ గణేశన్ కన్నుమూత

పొందుతూ శుక్రవారం రాత్రి ఆయన కన్నుమూసినట్టు రాజ్‌భవన్ అధికారులు తెలిపారు. ఈనెల 8న ఆయన చెన్నైలోని తన నివాసంలో కుప్పకూలడంతో తలకు గాయమైంది. దీంతో ఆయనను వెంటనే ఆసుపత్రిలో చేర్చారు.

నాగాలాండ్ గవర్నర్ గణేశన్ మృతికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సహా పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు. గణేశన్ నిజమైన జాతీయవాది అని, ప్రజాసేవ, జాతి నిర్మాణానికి తమ జీవితాన్ని అంకితం చేశారని ప్రధాని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు. తమిళనాడులో బీజేపీ బలోపేతానికి ఎంతో కృషి చేశారని, తమిళ సంస్కృతిని ఆయన ఎంతగానో ఇష్టపడేవారని అన్నారు. గవర్నర్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గణేశన్ మృతి తనను దిగ్భ్రాంతికి గురి చేసిందని నాగాలాండ్ ఉప ముఖ్యమంత్రి యంతుంగో పాటన్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా జీవితంలో ఆయన ఎంతో హుందాగా వ్యవహరించేవారని, నిరంతరం ప్రజాసంక్షేమానికి కట్టుబడి పనిచేశారని గుర్తుచేసుకున్నారు.గణేశన్ 1945 ఫిబ్రవరి 16న తంజావూరులో జన్మించారు. ఆర్ఎస్ఎస్ భావజాలంతో ఆకర్షితులైన ఆయన 20 ఏళ్లు సంఘ్‌లో సేవలందించారు. తమిళనాడులో బీజేపీ బలోపేతానికి కృషి చేశారు. ఆ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా 2006-2009 మధ్య పని చేశారు. ఆ తర్వాత మణిపూర్ గవర్నర్‌గా, పశ్చిమబెంగాల్ గవర్నర్‌గా అదనపు బాధ్యతలు చేపట్టారు. నాగాలాండ్ 21వ గవర్నర్‌గా గణేశన్ 2023 ఫిబ్రవరి 20న పదవీ బాధ్యతలు చేపట్టారు.

## హైదరాబాద్ ప్రాపర్టీ షో ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రసంగం

పెట్టుబడులను ఆహ్వానిస్తున్నాం. పెట్టుబడులకు రక్షణ కల్పించడమేకాదు.. లాభాలు వచ్చేలా ప్రోత్సహించే బాధ్యత మా ప్రభుత్వానిది.. మాది. రాజకీయ నాయకులు సృష్టించే అపోహలకు మీరు ఊతం ఇస్తే నష్టపోయేది మీరే. అలాంటి అపోహలను తొలగించడానికే ఇక్కడికి వచ్చా. ఇతర దేశాల ప్రతినిధులను ఇక్కడ పెట్టుబడులకు ఆహ్వానించే మేము%8%
ఇక్కడే ఉన్న మిమ్మల్ని ఎందుకు వదులుకుంటాం?' అని సీఎం రేవంత్ రియల్ ఎస్టేట్ రంగ ప్రముఖుల్ని ఉద్దేశించి వ్యాఖ్యానించారు.పెట్టుబడుల విషయంలో మీకే మా మొదటి ప్రాధాన్యత అని క్రెడయ్ నిర్వాహకుల్ని ఉద్దేశించి ప్రసంగించిన సీఎం రేవంత్ రెడ్డి.. 'నేను సగటు మధ్యతరగతి ఆలోచనలు ఉన్న ముఖ్యమంత్రిని. కొల్లగొట్టి విదేశాలకు తరలించుకుపోవాలన్న విశాల దృక్పథం ఉన్న వాడిని కాదు. సమాజ శ్రేయస్సు కోసమే నేను ఆలోచిస్తా..అందుకే మీరు అడిగిన కొన్నింటికి నేను అంగీకరించకపోవచ్చు.. నేను ఎప్పటికీ మీకు ఆ రకంగా సహకరించను.. పారదర్శక విధానంలో ప్రజలకు ఉపయోగపడేలా అభివృద్ధికి సహకరించేందుకు నాకు అభ్యంతరం లేదు.' సీఎం క్లారిటీ ఇచ్చారు.

## రాహుల్ ప్రాతినిధ్యం వహిస్తున్న రాయ్ బరేలీల 71,977 దొంగ ఓటు

ఈవీఎంలను తీసుకురావాలని నిర్ణయించారు. ఆయన కుమారుడు రాహులేమో ఈవీఎంలను వద్దంటున్నారు. 20వ శతాబ్దంలో దేశానికి కంప్యూటర్ పరిచయం చేసిన నాన్న ఆలోచన ప్రోగ్రెసివ్.. కొడుకు ఆలోచనేమో డిస్ట్రక్టివ్" అని ఎద్దేవా చేశారు.రాహుల్‌పై మాట్లాడే స్థాయి రఘునందన్‌కు లేదు: అద్దంకి హరీశ్‌తో ఒప్పందం చేసుకుని బీఆర్ఎస్ సహకారం తీసుకుని ఎంపీగా గెలిచిన రఘునందన్‌కు రాహుల్‌పై మాట్లాడే స్థాయి లేదని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు. పెద్దవాళ్లపై మాట్లాడితే పెద్దోడినైపోతానని రఘునందన్ అనుకుంటున్నారని, కానీ బీజేపీలోనే ఆయనకు ఆధారం లేదని అన్నారు.

## ముత్యాలు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




**ఘట్కేసర్ ఆగస్టు 15 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని అంబేత్కర్ కూడలి వద్ద కాంగ్రెస్ పార్టీ ఘట్కేసర్ మున్సిపల్ అధ్యక్షుడు మామిళ్ళ ముత్యాలు ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఘాట్ కేసర్ మున్సిపల్ ఉప అధ్యక్షుడు కోరుబోతు నాగరాజు, అశ్రఫ్ అలీ, మేకల సునీల్, సుధాకర్, రాజు, సత్తిరెడ్డి, ఫారుక్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన అలకుంట్ల వెంకన్న 79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మన దేశం 19 47 ఆగస్టు 15వ తేదీన స్వతంత్రం పొందింది. పూజ్య బాపూజీ నేతృత్వంలో ప్రపంచ చరిత్రలోనే తొలిసారిగా సత్యం అహింస మార్గాలతో బ్రిటిష్ సామ్రాజ్యాన్ని పేకిలించిన చరిత్ర భారత స్వతంత్ర ఉద్యమ చరిత్రకు ఉంది. ఈ కార్యక్రమంలో, ఆలకుంట్ల యాదగిరి. ఓర్సు సత్తయ్య. కొడదల ఎల్లయ్య . కోడదల బిక్షపతి. ఆలకుంట్ల మహేష్. ఓర్సు ఎల్లయ్య. కొడదల మల్లయ్య . ఆలకుంట్ల సందీప్. ఆలకుంట్ల మల్లేష్. ఆలకుంట్ల చందు. తదితరులు, కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పీర్జాదిగూడ 25వ డివిజన్లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

### పలు కాలనీలలో జాతీయ జెండాను ఆవిష్కరించిన 25వ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి





**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):**పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ముఖ్యఅతిథిగా స్థానిక మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి పాల్గొని శ్రీ సాయి ఎంక్లేవ్, విహారిక కాలనీ,సాయి హిల్స్, కార్ల్ అకాడమీ, ఇంద్రప్రస్థాన్, వెస్ట్ క్రాంతి కాలనీ శ్రీ సాయి నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ మరియు కామన్,25వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు హాజరై, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల సేవలను గుర్తుచేసుకుంటూ,మిఠాయిలు పంచడం జరిగింది.ఈ యొక్క జెండా వందన కార్యక్రమంలో 25వ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీల అధ్యక్ష,కార్యదర్శులు,కాలనీ అసోసియేషన్ సభ్యులు,డివిజన్ నాయకులు,కాలనీవాసులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# జనగామ జిల్లా కేంద్రంలో జాతీయ జెండాను ఎగరవేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

### జనగామ జిల్లా కేంద్రంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**జనగాం (నమస్తే హైదరాబాద్ )**జనగామ జిల్లా కేంద్రంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ అలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు.
ఆలేరు నియోజకవర్గం నుంచి భారీ కాన్వాయ్ తో జనగామ జిల్లా కేంద్రానికి చేరుకుని జనగామ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కొమ్మూరి ప్రతాపరెడ్డి తో కలిసి జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.
అనంతరం జనగామ జిల్లా కేంద్రంలోని ధర్మకంచ మినీ స్టేడియం లో నిర్వహిస్తున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో బీర్ల అయిలయ్య పాల్గొన్నారు..ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ షేక్ పాషా ఇతర అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జాతీయ జెండాను ఎగరవేశారు.
ఆ తర్వాత విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు వీక్షించారు, వేడుకల్లో ఏర్పాటు చేసిన కాలనీ చూసారు. ఉత్తమ పనితీరును కనబరిచిన దేవరుప్పుల మండల ఎస్సై సృజన్



కుమార్ పురస్కారాలు అందజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి పథకాలు పనుల పైన సందేశాన్ని అందజేశారు.

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండా ఆవిష్కరించిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్



**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండల కేంద్రంలోని 79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మన దేశానికి స్వాతంత్రం లభించి నేటికీ 79 సంవత్సరాలు గడిచింది. మన దేశం ప్రపంచ చిత్రపటంలో సమున్నత స్థానానికి చేరుకుంది. నేడు అగ్ర రాజ్యాలతో పోటీపడుతూ మన దేశం ఒక ఆర్థిక శక్తిగా ఎదిగింది. అని చెప్పుకున్నందుకు మనమంతా గర్వపడాలి. నేడు భారతదేశంలో ప్రపంచం అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా అంతేకాదు ప్రపంచంలోనే నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా కూడా భారతదేశం అవతరించింది. అయితే ఈ కీర్తి శిఖరాలను చేరుకోవడానికి మన దేశం స్వాతంత్రం పొందడానికి ఎంతోమంది త్యాగదనులను తమ జీవితంలనూ సైతం త్యాగం చేశారు. ఈ కార్యక్రమంలో. జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంసింగ్, పిఎసిఎస్ డైరెక్టర్ కొత్త జలంధర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు మల్లేష్, మండల అధికారి ప్రతినిధి అనుమంతు, మండల యూత్ అధ్యక్షులు బానోతు నవీన్ నాయక్, ఏల సుందర్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ కుతాటి నరసింహులు, జోగు సోమ నరసయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మాచర్ల బాబు, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లోడంగి వెంకటేశ్వర్లు, కొల్లూరి సోమయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గుండె రమేష్, మాజీ సర్పంచ్ బానోత్ రాజన్న, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘట్కేసర్ మున్సిపాలిటీలో బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు పొందిన మహేందర్




**ఘట్కేసర్ ఆగస్టు 15 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఘట్కేసర్ మున్సిపాలిటీలో బెస్ట్ ఎంప్లాయర్ అవార్డు పొందిన మహేందర్. మహేందర్ ను చాలువతో కప్పి మేమంటూ ఇచ్చిన మున్సిపల్ కమిషనర్ రాజేష్. మహేందర్ మాట్లాడుతూ తనకు బెస్ట్ ఎంప్లాయర్ అవార్డు ఇచ్చిన కమిషనర్ కి ధన్యవాదాలు తెలుపుతూ, సహకరించిన సహా ఉద్యోగులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## జిల్లా ఉత్తమ ఎంపీఓ అవార్డు అందుకున్న నాగారం ఎంపీఓ కె.మారయ్య




**నాగారం, నమస్తే హైదరాబాద్:(ఆగష్టు 15)** విధులపట్ల అంకిత భావంతో పనిచేసి, ప్రజలకు ఉత్తమ సేవలు అందించినందుకు గాను నాగారం ఎంపీవో కె.మారయ్యను జిల్లా ఉత్తమ ఎంపీఓ అవార్డు వరించింది. ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సంద్భంగా ఉత్తమ అవార్డు గ్రహీత మారయ్యను ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది శాలువాలతో ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు.

# నాగారం మండలంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**నాగారం, నమస్తే హైదరాబాద్:(ఆగష్టు 15)**నాగారం మండలంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ హరికిషోర్‌శర్మ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మారయ్య, పోలీస్ స్టేషన్‌లో సీఐ డి.నాగేశ్వర్‌రావు, మండల విద్యావనరుల కేంద్రంలో ఎంఈవో వాసం ప్రభాకర్, వ్యవసాయశాఖ కార్యాలయంలో కష్ణకాంత్, పీహెచ్‌సీలో డాక్టర్ నాగరాజు, పంచాయితీరాజ్ శాఖ కార్యాలయంలో డీఈఈ బాబురావు, పశువైద్యశాలలో డాక్టర్ బత్తుల రవి, విద్యుత్‌శాఖ కార్యాలయంలో ఏఈఈ మహేంద్రనాథ్, మండల సమైక్య కార్యాలయంలో ఏపీఎం వెంకన్న, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, మోడల్‌స్కూల్‌లో ప్రిన్సిపల్ బి.చంద్రబాబు, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు మంచినీళ్ల మహేందర్, ఈటూరు గ్రామంలో ప్రతిభ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు పేరాల గోపిలు జాతీయ జెండాలను ఎగరవేశారు. అలాగే ఆయా గ్రామాల్లోని గ్రామపంచాయితీ కార్యాలయాల్లో ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు, ప్రభుత్వ పాఠశాల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాలను ఎగరవేశారు. అనంతరం స్వీట్లను పంపిణీ చేసి, స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఐలయ్య, డీటీ షాహిన్‌బేగం, ఆర్ఐ షఫీ, పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




**ఘాట్ కేసర్ ఆగస్ట్ 15 (నమస్తే హైదరాబాద్)**మేడ్చల్ జిల్లా, ఘాట్ కేసర్ మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘట్కేసర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన లయన్ క్లబ్ ఆఫ్ చార్టెడ్ ప్రెసిడెంట్ లయన్ సారా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్వాతంత్ర దినోత్సవ వేడుకలు భాగంగా ప్రెసిడెంట్ సారా శ్రీనివాస్ గౌడ్ జెండా ఆవిష్కరించారు. తను మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ బచ్చు ప్రమోద్ గుప్త, ట్రెజరర్ సన్నిధి ప్రసాద్, లైన్స్ క్లబ్ మెంబర్స్ నరేష్ గుప్తా, రేసు లక్ష్మారెడ్డి, సగ్గు వేణుమాధవ్, ఎస్ రాజు, చందుపట్ల లక్ష్మారెడ్డి, రవిశంకర్, బిందు, లక్ష్మి, మాధవి, మమతా శర్మ, రవికుమార్, లంబ సత్యనారాయణ, అభిమానులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

## జాతీయ జెండా ఆవిష్కరించిన నల్ల శ్రీరాములు






**దేవరుప్పుల(నమస్తే హైదరాబాద్ )**దేవరుప్పుల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో79వ స్వాతంత్రం దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎందరో త్యాగమూర్తుల త్యాగ ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందన్నారు. వారు తమ ప్రాణాలను ప్రణపాయంగా భావించి దేశం కోసం పోరాడారని. అలాగే అనునిత్యం సైనికులు దేశ రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెట్టి సరిహద్దుల్లో కాపలా కాస్తున్నారన్నారు వారందరికీ మనం రుణపడి ఉంటామన్నారు, మనం దేశంలో ఇంత స్వేచ్ఛగా భావిస్తున్నామంటే . నాటి స్వాతంత్ర సమరయోధుల త్యాగ ఫలితమే . దేశం కోసం దేశ భవిష్యత్తు కోసం తమ ప్రాణాలను సైతం పండగ పెట్టిన పోరాటయోధులను ఎన్నింటికి మర్చిపోలేం. కులమత ప్రాంతాలకు అతీతంగా ఐక్యంగా అన్నదమ్ముల కలిసి ఉంటున్న భారతీయులకు స్వాతంత్ర దినోత్సవ గొప్ప పండగ రోజు అన్నారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

# ఘట్కేసర్ కరెంట్ ఆఫీస్ లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**ఘట్కేసర్ ఆగస్టు 15 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఘట్కేసర్ కరెంట్ ఆఫీస్ లో ఏ డి ఈ విజయ్ కుమార్ రెడ్డి జెండా ఆవిష్కరించారు. అనంతరం తాను మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. ఈ స్వాతంత్రం రావడానికి కారణమైన వాళ్లను ఒకసారి గుర్తు చేసుకోవడం మన కర్తవ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కరెంట్ ఆఫీస్ ఘాట్ కేసర్ సెక్షన్ ఆల్ స్టాఫ్ పాల్గొన్నారు.

# సొంత ఖర్చులతో టై బెల్ట్ ఫోటో ఐడెంటిటీ కార్డులు విద్యార్థులకు అందజేత:

## గ్రామస్తుల సహకారం ఉంటే ప్రభుత్వ పాఠశాలలు గొప్ప స్థితిలో ఉంటాయి ఎంఈవో కళావతి





**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)** 79 వ స్వాతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా,దేవరుప్పుల మండలం చిన్నమడూరు గ్రామంలోని మూడు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు గ్రామ యువకుడు వంగ అర్జున్ సొంత ఖర్చులతో టై బెల్ట్ మరియు ఫోటో ఐడెంటిటీ కార్డులను విద్యార్థులకు చేతుల మీదుగా అందజేశారు. గ్రామానికి చెందిన జోగేశ్వర్ జడ్పిహెచ్ఎస్ చిన్నమడూరు పాఠశాల విద్యార్థులకు షూ మరియు సాక్సులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తమ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కొరకు కట్టుబడి ఉన్నామని, ఇప్పుడు చేసినది మాత్రమే కాక ఇక ముందు కూడా మరిన్ని విషయాలలో పాఠశాలలకు సహకరిస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, దేవరుప్పుల ఎంఈఓ జి. కళావతి వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ, గ్రామస్తుల సహకారం ఉంటే ప్రభుత్వ పాఠశాలలో గొప్ప స్థితిలో ఉంటాయని, మండలంలోని అత్యధిక పాఠశాలలల్లో దాతల ద్వారా విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్, టై, బెల్ట్, బ్యాడ్జి, షూ అందాయని, సమాజం పాఠశాలల వైపు చూస్తుందనడానికి ఇదొక నిదర్శనమని అన్నారు. తాము పని చేస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చదివిస్తున్న నెల్లుట్ల మాలతీలత, కందగట్ల ఆనంద్ ప్రసాద్ లను ఈ కార్యక్రమంలో సత్కరించారు. విద్యార్థులు సావిత్రిబాయి పూలే, దుర్గాబాయి దేశ్ ముఖ్, భగత్ సింగ్, చిట్యాల ఐలమ్మ, రాణి రుద్రమదేవి మొదలగు పాత్రలతో పాటు పోలీస్, డాక్టర్, లాయర్ వంటి వృత్తుల వేషధారణతో మరియు నృత్య ప్రదర్శనలతో అందరినీ అలరించారు. ఈ వేడుకలలో వంగ దశరథ, కృష్ణ, హాస్టల్ వార్డెన్ పూర్ణచందర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మర్యాల మాధవి, గ్రామ పెద్దలు, యువకులు, ఉపాధ్యాయులు సత్యనారాయణ, ఏ. ప్రవీణ్ కుమార్, పి ప్రవీణ్, సుమతి, వరలక్ష్మి, అరుణోదయ కుమారి, నళిని, సరిత, రజనీకాంత్, అంజిరెడ్డి, రంజిత్ రావు, విజయలక్ష్మి, అశ్విని, దిలీప్ రెడ్డి తదితరుల, పాల్గొన్నారు.

# మహేంద్ర కాలనీలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**పోచారం ఆగస్టు 15 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని మహేంద్ర కాలనీలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ రాములు, టి యాదగిరి, ఎం శ్యాంసుందర్, బి రాజు గౌడ్, జి.రవి, ఏ ఎల్లయ్య, సిహెచ్ కృష్ణయ్య, ఎస్.కె అన్వర్ భాష, కే సురేష్, కృపాకర చారి, కాలనీవాసులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్.



**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** శుక్రవారం స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ కూకట్ పల్లి డివిజన్ శేషాద్రి నగర్ కమ్యూనిటీ హాల్ లో జాతీయ జెండా ఎగురవేసి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో త్యాగధనుల పోరాట ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ స్వతంత్ర మని వీరుల త్యాగాలను భావితరాలకు తెలిసేలా ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, ప్రభాకర్, విష్ణు, శంకర్, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యాలయం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న బి ఆర్ ఎస్ సీనియర్ నేత వేముల చిన్న



**ఉప్పల్, ఆగస్టు 15 ( నమస్తే హైదరాబాద్ ):** 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యాలయంలో బి ఆర్ ఎస్ ఎమ్మెల్సీ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వేముల చిన్న మాట్లాడుతూ స్వాతంత్రం సాధించటం కోసం ఎంతోమంది తమ ప్రాణాలను అర్పించారని వారిని స్మరించుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. స్వాతంత్ర ఫలితాలు అందరికీ అందాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు సంపత్ రావు, శివ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘట్కేసర్ పోలీస్స్టేషన్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**ఘట్కేసర్ ఆగస్టు 15 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఘట్కేసర్ పోలీస్స్టేషన్లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు భాగంగా బాలస్వామి జెండా ఆవిష్కరించారు. ఎస్ హెచ్ ఓ బాలస్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్రం కోసం పోరాడిన వారిని ఈ సమయంలో గుర్తు చేసుకోవడం చాలా అవసరమని, ఈ తరానికి వారికి మన పూర్వీకులు చేసిన త్యాగాలను తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డి ఐ శ్రీనివాసులు, ఎస్సై శేఖర్, శ్రీ రాఘవేంద్ర, ఎస్సై హీన, ఎస్సైలు, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్స్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వర్ధమానుకోట గ్రామంలో వరలక్ష్మివ్రతం పూజలు



**నాగారం, నమస్తే హైదరాబాద్:(ఆగష్టు 15)** మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో శ్రావణ మాసం మూడో శుక్రవారం సందర్భంగా భక్తులు వరలక్ష్మి వత్రం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకం, సహాస్త్ర నామార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు కాశీ వెంకటేశ్వర్లు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న ఉప్పల్ బబుల్జ్ స్కూల్ విద్యార్థుల ర్యాలీ





**ఉప్పల్, ఆగస్టు 14 ( నమస్తే హైదరాబాద్ ):** 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉప్పల్ బబుల్జ్ ప్రైమరీ స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రుల ఆధ్వర్యంలో ఘనంగా తిరంగ ర్యాలీ నిర్వహించారు. బబుల్జ్ ప్రైమరీ స్కూల్ నుండి ఉప్పల్ రింగ్ రోడ్డు వరకు ర్యాలీ కొనసాగింది. ఉప్పల్ రింగ్ రోడ్డులో మల్కాజ్గిరి ఏసీపీ చక్రపాణి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ బబుల్జ్ ప్రైమరీ స్కూల్ కరస్పాండెంట్ ఏ. చందన, ప్రిన్సిపాల్ ఏ శ్రీనివాస్ గౌడ్, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నారపల్లి కరెంట్ ఆఫీస్ లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**నారపల్లి ఆగస్టు 15 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని నారపల్లి గ్రామంలో నారపల్లి కరెంట్ ఆఫీస్ లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రదీప్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. కొందరు త్యాగం వల్ల మనం ఈ స్వాతంత్రాన్ని అనుభవిస్తున్నాము, వారిని సమయంలో గుర్తు చేయడం మన కర్తవ్యం. ఈ కార్యక్రమంలో నారేపల్లి కరెంట్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోచారం మున్సిపల్ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**పోచారం ఆగస్ట్ 15 (నమస్తే హైదరాబాద్)**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ప్రత్యేక అధికారి విద్యాధర్ జెండా ఆవిష్కరణ జరిగినది. ఈ కార్యక్రమంలో మేనేజర్ అశోక్, సీనియర్ అసిస్టెంట్ కిరణ్ కుమార్, డీ ఈ మహిపాల్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొనారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**ఘట్కేసర్ ఆగస్ట్ 15 (నమస్తే హైదరాబాద్)**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ ఆవరణలో ఘనంగా 75వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఘట్కేసర్ మున్సిపల్ కమిషనర్ రాజేష్ జాతీయ జెండా ఆవిష్కరణ జరిగినది. తాను మాట్లాడుతూ ఘట్కేసర్ మున్సిపల్ ప్రజలకు, సిబ్బందికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ సతీష్, సానిటరీ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, మున్సిపల్ సిబ్బంది, శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యతకు ప్రతి పౌరుడు కృషి చేయాలి : మహేందర్ నాయక్



**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):**స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో ప్రతి భారత పౌరుడు జాతీయ సమైక్యత పరిరక్షణకు కృషి చేయాలని దీనబంధు కాలనీ సొసైటీ అధ్యక్షుడు ఎం. మహేందర్ నాయక్ పిలుపునిచ్చారు.

79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం సొసైటీ కార్యాలయంలో కాలనీవాసులతో కలిసి మహేందర్ నాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహనీయుల పోరాటం, త్యాగాల ఫలితంగానే దేశం బ్రిటిష్ వలస పాలకుల బానిస సంకెళ్ళ నుండి విముక్తి సాధించిందని పేర్కొన్నారు. ప్రతి భారతీయుడు గుండెల నిండా దేశభక్తిని నింపుకుని జాతీయ సమైక్యత కాపాడేందుకు కృషి చేయాలని, పౌరుల్లో జాతీయ భావాన్ని మరింత పెంపొందించుకోవాలని సూచించారు.

మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సొసైటీ కోశాధికారి ఆవుల రాజు, వార్డు సభ్యుడు ఎల్లం నాయుడు, మోహన్ రావు, సుహాస్, రాంబాబు, బసవరాజు, గణేష్, లింగరాజు, సదానంద్, శ్రీనివాస్, సుదర్శన్, వెంకటేష్, భాస్కర్ రావు, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నాటి స్వాతంత్ర యోధుల పోరాట ఫలితమే నేడు మనం పిలుస్తున్న స్వేచ్ఛావాయువులు

**పిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**

**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా రమేష్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లలోను స్థానిక నాయకులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.పార్టీ నాయకులకు కార్యకర్తలకు తెలంగాణ ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి నాయకుల సేవా నిరతిని గుర్తుంచుకొని దేశ అభివృద్ధి కోసం వారి బాటలో నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ ,బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్ సి సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు మరియు కార్యకర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## 79వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలలో పాల్గొన్న జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు.





**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** జనసేన పార్టీ కుకట్ పల్లి నియోజకవర్గ కార్యాలయంలో ఈరోజు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా

జనసేన పార్టీ వైస్ ప్రెసిడెంట్, టీటీడీ బోర్డు మెంబర్ బొంగునూరు మహేందర్ రెడ్డి , స్టేట్ ఇంచార్జి నేమూరి శంకర్ గౌడ్ మరియు, సీనియర్ నాయకులు రామ్ తల్లూరి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి సాగర్, కూకట్పల్లి నియోజకవర్గ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్,హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా శంకర్ గౌడ్, సాగర్, ప్రేమ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకొని, యువత దేశాభివృద్ధిలో ముందుండి కృషి చేయాలని పిలుపునిచ్చారు. జాతీయ పతాకావిష్కరణ అనంతరం దేశభక్తి గీతాలు ఆలపించబడగా, స్థానికులు మరియు పార్టీ కార్యకర్తలు దేశభక్తి నినాదాలతో కార్యక్రమాన్ని మరింత ఉత్సాహంగా కొనసాగించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దామోదర్ రెడ్డి, వీరమహిళా విభాగం చైర్మన్ మండపాక కావ్య, జనరల్ సెక్రెటరీ శిరీష కోట, కోదాడ ఎం ఎల్ ఎ కంటెస్టెడ్ సతీష్ రెడ్డి , ఖమ్మం ఎం ఎల్ ఎ కంటెస్టెడ్ రామకృష్ణ, వైస్ చైర్ పర్సన్ ఎం.నిహారిక నాయుడు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ లికిత, పటాన్చెరువు రీఛార్జ్ రాజేష్, కొత్తగూడెం ఇంచార్జ్ కార్తీక్, శేర్లింగంపల్లి ఇంచార్జ్ మాధవ రెడ్డి , కొత్తగూడెం మరియు జనసేన నాయకులు , వీర మహిళలు మరియు జనసేన కార్యకర్తలు తధితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ డివిజన్లో స్వతంత్ర దినోత్సవ వేడుకలో పాల్గొన్న రజిత పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, ఆగస్టు 15 ( నమస్తే హైదరాబాద్ ):** స్వతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని ఉప్పల్ డివిజన్లో పలు కాలనీలలో ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. వార్డ్ ఆఫీస్ భరత్ నగర్, భరత్ నగర్ మాల్ మైసమ్మ టెంపుల్, కచ్చేరి స్కూల్ కుమ్మరి బస్తి,గణేష్ నగర్ చర్చ్,భరత్ నగర్ ఫేస్-2,శేష సాయి నగర్, మల్లికార్జున్ నగర్, సౌత్ స్వరూప్ నగర్, డీసీఎం అడ్డ నల్లచెరువు కట్ట,వెంకటేశ్వర కాలనీ నల్ల పోచమ్మ గుడి, శాంతినగర్ కమిటీ హాల్, సత్యా నగర్ కమ్యూనిటీ హాల్, సాయిరాం కాలనీ కమ్యూనిటీ హాల్, సాయిబాబా కాలనీ, న్యూ విజయపురి కాలనీ, విజయపురి కాలనీ, హనుమ సాయి నగర్ తదితర కాలనీలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో కార్పొరేటర్ పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఇతరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ లో జాతీయ జెండాను ఎగురవేసిన మందముల పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్, ఆగస్టు 15 ( నమస్తే హైదరాబాద్):** 79 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని సందర్భంగా మల్లాపూర్ డివిజన్ లో ని గాంధీ విగ్రహం వద్ద ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమం లో మల్లాపూర్ డివిజలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్, పీజీ. సుదర్శన్, ఉమేష్ గౌడ్, దంతూరి రాజు గౌడ్, నేమలి అనిల్, కోయగూరబాలరాజ్, ఎస్ వి కిట్టు, మనోహర్ కాంగ్రెస్ నాయకులు, కార్యాకర్తలు పాల్గొన్నారు.

## 47 డివిజన్ డీజిల్ కాలనీ భవాని నగర్ లో ఘనంగా నిర్వహించిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**కాజిపేట్ ఆగస్టు 15 నమస్తే హైదరాబాద్** కాజీపేట మండలం 47వ డివిజన్ డీజిల్ కాలనీ భవాని నగర్ లో 79వ స్వాతంత్రం దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో 47వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ సందెల విజయ్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇమ్మడి బాబు కాసర్ల నాగేష్ సత్యవరం మధుకర్ గంగుల రాజిరెడ్డి అశోక్ సురేందర్ చిన్న మాతంగి విలియమ్స్ మాచర్ల శేఖర్ జార్జి భవాని నగర్ కాలనీ పెద్దలు ఎల్లయ్య ఏకాంబరం భూపాల్ రెడ్డి చిర్ర గోవర్ధన్ సదానందం మేక రాజు వెంకటస్వామి కుమారస్వామి నాగరాజు శంకర్ వెంకటయ్య పాస్టర్ యోహాను అనిల్ జయరాజు యూత్ మెంబర్స్ సుమన్ , వినోద్, అబ్బో, నరేష్, బన్నీ, చిన్ను, ప్రశాంత్, మరియు కాలనీ చిన్నారులు కాలనీ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**నమస్తే హైదరాబాద్ ఆగస్టు 15 (ధర్మసాగర్): ధర్మసాగర్** జన మిత్ర యూత్ ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర దినోత్సవం జరుపుకోవడం జరిగినది ఈ కార్యక్రమంలో జెండా ఆవిష్కరణ చేసిన తెలంగాణ ఉద్యమ కళాకారుడు నంది అవార్డు గ్రహీత నక్క సుమన్ పాల్గొన్నవారు జన మిత్ర యూత్ అధ్యక్షులు కొట్టే ప్రవీణ్ సోంపల్లి తరుణ్ సదిరం మహేష్ తదితరులు పాల్గొన్నారు

## రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి. రఫీక్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**ఉప్పల్, ఆగస్టు 15 ( నమస్తే హైదరాబాద్):**రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ రఫీక్ అధ్వర్యం లో 79వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై రామంతపూర్ రాజీవ్ గాంధీ బొమ్మ దగ్గర మందముల పరమేశ్వర్ రెడ్డి జాతీయ జెండావిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిసిసి ప్రతినిధి మొహమ్మద్ తోఫిక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కంది ఆగి రెడ్డి, మాజీ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి, రామంతపూర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వల్ల శ్రీకాంత్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జలీల్ భాషా, రామంతపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సందీప్, బీసీ సెల్ రాష్ట్ర నాయకులు గరిక సుధాకర్, రామంతపూర్ మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ రాజిరెడ్డి రెడ్డి, రామంతపూర్ డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సంధ్యారాణి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పూస సత్తయ్య, బెస్త భాస్కర్, రామంతపూర్ మైనార్టీ సెల్ అధ్యక్షులు అస్మత్ భాషా, ముత్యాల జంగయ్య, భాస్కర్, సీమ కళ్ళ జంగయ్య, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ సెక్రటరీ తోట శంకర్, సచిన్, ఉప్పల్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మహమ్మద్ షకీల్, ఉప్పల్ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి స్వామి, మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు మహమ్మద్ నయీమ్, మొహమ్మద్ జిల్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అశోక్ పూస, బాలరాజ్, కేబుల్ అశోక్, సాయి, చింటూ, సూరి ఐకాన్ మధు, సుధాకర్, బాలు, సాయి, మహిళా కాంగ్రెస్ నాయకులు మెంగా శోభ, అంబికా, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

## విజన్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, రియల్ విజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా బ్లడ్ క్యాంప్





**ఉప్పల్, ఆగస్టు 15 ( నమస్తే హైదరాబాద్ ):** 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా రియల్ విజన్ ఇన్ఫ్రాప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ,రియల్ విజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సహకారంతో మెగా బ్లడ్ క్యాంప్ ను ఉప్పల్ లో శుక్రవారం నిర్వహించారు.. ఈ బ్లడ్ క్యాంపులో దాదాపు 200 మందికి పైగా రక్తదానం చేశారు.. ఈ కార్యక్రమం లో రియల్ విజన్ మేనేజింగ్ డైరెక్టర్స్ బాలాజీ,సతీష్ లు మాట్లాడతూ స్వాతంత్ర దినోత్సవం పండగ రోజున రియల్ విజన్ గ్రూప్, రియల్ విజన్ ఫౌండేషన్ ద్వారా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడమే కాకుండా ఈ ఫౌండేషన్ ద్వారా అనాధ పిల్లలకు, అనాధ ఆశ్రమాలకు, చెవిటి మూగ ఫౌండేషన్లకు ఆర్థిక సహాయాన్ని అందించడం జరుగుతుందని చెప్పారు.ఎందుకంటే రియల్ ఎస్టేట్ సంస్థలు ఆర్థిక ఎదుగుదల కోరుకుంటాయి కానీ రియల్ విజన్ గ్రూప్ మాత్రం ఆర్థిక ఎదుగుదలతో పాటు, సామాజిక బాధ్యతగా సమాజ పురోభివృద్ధినీ కూడా కోరుకునే సంస్థగా కొనియాడారు. రక్తదానం అనేది సహాయం కాదని, అది ఒక జీవితమని తెలిపారు. అంతే కాకుండా వారి దగ్గర ఉన్న మార్కెటింగ్ టీమ్ కూడా మీరు ఇలాంటి ఎన్నో సహాయ, సహకారాలు అందించాలని కోరుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రియల్ విజన్ గ్రూప్ అధినేతలు ఎల్లా గౌరీపతిరావు ,జెక్క బాలాజీ , బి.సతీష్ గౌడ్, ఎల్లా కృష్ణ , మార్కెటింగ్ డైరెక్టర్స్, మార్కెటింగ్ మార్కెటింగ్ సిబ్బంది, ఆఫీస్ సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు.

## చిలుకా నగర్ డివిజన్ లో జాతీయపతాకాన్ని ఆవిష్కరించిన కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్





**ఉప్పల్, ఆగస్టు 15 ( నమస్తే హైదరాబాద్ ):**79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించిన కార్పొరేటర్ కార్యాలయంలో జాతీయ జెండాను కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఆవిష్కరించారు. డివిజన్లోని పలు కాలనీలో బస్తీల్లో ముఖ్య అతిథులుగా చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ముందుగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.
అనంతరం కార్పొరేటర్ కార్యాలయం, చిల్కానగర్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల తో కలిసి జండా ఆవిష్కరించారు.డివిజన్లోని బీరప్ప గడ్డ లైబ్రరీ వద్ద, సౌత్ ప్రశాంత్ నగర్ లో, ఇందిరానగర్ కాలనీలో, అంబేద్కర్ నగర్ గవర్నమెంట్ స్కూల్లో, బ్యాంక్ కాలనీలో, సాయిరాం నగర్ కాలనీలో, న్యూ రామ్ నగర్ లో, చిల్కానగర్ గుట్టపై నవోదయ వెల్ఫేర్ అసోసియేషన్, సకినాల చందు, ఫరీద్ ఏర్పాటు చేసిన జాతీయ జండాలను ఆవిష్కరించారు.
కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, మహిళలు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మరియు వారి కమిటీ సభ్యులు, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్, కాలనీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భారత యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**ఉప్పల్, ఆగస్టు 15 ( నమస్తే హైదరాబాద్ ):** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉప్పల్ డివిజన్ లోని భారత యువజన సంఘం ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం వద్ద భారత యువజన సంఘం ఇంచార్జి అధ్యక్షులు బజారు అర్జున్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉప్పల్ మాజీ చైర్మన్, భారత యువజన సంఘం కన్వీనర్ మేకల శివారెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేకల శివారెడ్డి మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల త్యాగఫలమే స్వాతంత్ర ఫలితం అని పేర్కొన్నారు. స్వాతంత్రం కోసం పోరాడిన వారిని స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బ నరసింహ రెడ్డి,సల్ల రాజిరెడ్డి, కంది కంటి అశోక్ కుమార్ గౌడ్,
సల్ల వీర రెడ్డి,బజార్ జగన్నాథ్ గౌడ్,జితేందర్ రెడ్డి ( పి జె ఆర్ ),బజార్ ప్రేమ్ కుమార్ గౌడ్,
ఏ సూరి యాదగిరి,బొమ్మగోని దాస్ గౌడ్,
బజార్ రామరాజు గౌడ్, బిక్కు మల్ల అంజయ్య,
బిక్కుమల్ల రమేష్, సుధాకర్ శెట్టి, చర్ల సుధాకర్,
బొంగు రమేష్ గౌడ్,ముష్యం రమేష్, లింగాల ఐలేష్, కె. శ్రవణ్,చంద్రకాంత్,గణేష్,సాయి, దీపక్,
బబ్బి చారీ,రాము,బజార్ హేమంత్,
సాయి రామ్,బింగి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్, ఆగస్టు 15 ( నమస్తే హైదరాబాద్):**సమరయోధుల పోరాటం,అమరవీరుల త్యాగఫలం బ్రిటీష్ పాలకులపై తిరుగులేని విజయం స్వాతంత్ర్య దినోత్సవం అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఉప్పల్ మున్సిపల్ కార్యాలయం లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సామ్రాజ్యవాదుల సంకెళ్లు తెంచుకుని భారత జాతి విముక్తి పొందిన చారిత్రాత్మకమైన రోజు ఇది అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ గోధుమల రాజు, కార్పొరేటర్లు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ , దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్ , శ్రీవాణి వెంకట్ రావు, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్, గంధం నాగేశ్వర్ రావు , అధికారులు, బి ఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు





**ఉప్పల్ ఆగస్టు 15 ( నమస్తే హైదరాబాద్ ):** 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఉప్పల్‌లోని సర్వే ఆఫ్ ఇండియా వద్ద గల ఇందిరాగాంధీ విగ్రహం వద్ద ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండావిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ

భారతదేశం ఇప్పటికి భిన్నత్వంలో ఏకత్వంగా ఉండగలుగుతుంది అంటే దానికి కారణం రాజ్యాంగం మాత్రమేనని తెలిపారు. కానీ గడిచిన కొన్ని సంవత్సరాలుగా పాలకులు రాజ్యాంగానికి తూట్లు పొడిచే ప్రయత్నం చేస్తున్నారని, రాజ్యాంగ మూలసూత్రాలను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అలాంటి వారి నుండి రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని, రాజ్యాంగాన్ని మనం కాపాడుకుంటేనే రాజ్యాంగం మనల్ని కాపాడుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# పేదలకు అన్నదానం చేసిన, సోల్స్ ఆఫ్ క్రిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్






**కాజీపేట: ఆగస్ట్ 15 నమస్తే హైదరాబాద్** సోల్స్ ఆఫ్ క్రిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాజీపేట రైల్వే స్టేషన్ ప్రాంతంలో ఉన్నటువంటి పేదలకు సుమారు 500 మందికి అన్నదానం చేశారు.. ముందుగా ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా వచ్చిన మాజీ టిపిసిసి సంయుక్త కార్యదర్శి సయ్యద్ రజాలి, మరియు 47 డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగ్ రావు లు ఆహారపదార్థాలు తనిఖీ చేశారు .

అంతరం ..వారి హస్తాలతో అన్నదానం ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....సోల్స్ ఆఫ్ క్రిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు పేదలకు ఆకలి అన్న వారికి సహాయం చేస్తూన్న అసోసియేషన్ ని అభినదిస్తూన్న అని అన్నారు.అలాగే ప్రజల తరుపున ప్రజాప్రతినిధుల తరుపున కృతజ్ఞతలు తెలియచేస్తున్న అని అన్నారు.మీరు ఇలాంటి కార్యక్రమాలు ఇంకా మును ముందు చేయాలని ఆశాభావం తెలియచేశారు. లాగే మీకు మేము.మరియు మా తరుపున దాతలు ఎప్పుఫు సహాయ సహకారాలు అందచేస్తాం అని చెప్పరు.అలాగే కార్పొరేటర్ సంకు నర్సింగ్ రావు మాట్లాడుతూ.. సోల్స్ ఆఫ్ క్రిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు గత నాలుగు సంవత్సరాలు గా నన్ను అతిథిగా పిలిచి నా చేతుల మీదుగా ఈ మహా అన్నదాన కార్యక్రమం చేయడ %ఎష్టుశ్రీఖ% అదృష్టం గా భావిస్తున్న అని అన్నారు. ప్రతి సంవత్సరం ఇలాగే కొనసాగించాలని.ఇంకా ఇలాంటి కార్యక్రమాలు చేయాలని మీ అసోసియేషన్ కి మా సహకారం ఎల్లపుడు ఉ ం ట ు ం ద ి ని అన్నారు.అనంతరం.. ఆల్ సోల్స్ ఆఫ్ క్రిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రసిడెంట్ ,ఒబ్రే విన్సెంట్. మాట్లాడుతూ..

ఆ ఈ సంస్థ ద్వారా . జన్మదిన సందర్భంగా కానీ . క్రిస్ట్ మాస్ సందర్భంగా కాని ప్రత్యేక సందర్భాలలో ప్రతి సంవత్సరం మేము అన్నదానం చేస్తున్నాం అని.అలగే చాలా రకాలు సోషల్ యాక్టివిటీస్ చేస్తూ ప్రజలకి ప్రతి క్షణం అందుబాటులో ఉ ంటున్నాం అని

ఇంకా దాతలు ఎవరైనా మా సంస్థ ద్వారా ప్రజలకి ఎటువటి సహాయం చేయాలన్న మా సంస్థని సంప్రదించోచ్చు అని అన్నారు.

ప్రజలకి సేవ చేసే కార్యక్రమంలో మా సేవ మిత్ర బృందం ఎప్పుడూ అందరికీ అందుబాటులో ఉంటుంది అని అన్నారు ..ఈ మహా అన్నదాన కార్యక్రమంలో..మాజీ టిపిసిసి సంయుక్త కార్యదర్శి సయ్యద్ రజాలి, మరియు 47 డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగ్ రావు. కాంగ్రెస్ నాయకు భారత్ తబ్బు, మరియు ఆల్ సోల్స్ ఆఫ్ క్రిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఒబ్రే విన్సెంట్. వైస్ ప్రెసిడెంట్ %+%. ఇనోష్ కోశాధికారి చైతన్య, సెక్రటరీ. జె రాబర్ట్ ఎక్స్యూటివ్ మెంబర్ ఎడ్వర్డ్.%ణతీ% మధు దుప్పటి ,క్రైస్తవుల నాయకులుతదితరులు పాల్గొన్నారు .

# రక్తం, నీరు ఒకే దగ్గర ప్రవహించవు.. అణుబాంబులకు భయపడం..



ప్రపంచంలో భారత్ ఇప్పుడు శక్తివంతంగా మారిందని ప్రధాని మోదీ అన్నారు. 140కోట్ల మంది భారతీయుల్లో ఆత్మవిశ్వాసం పెరిగిందని చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోటపై మోదీ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఆ తర్వాత జాతినుద్దేశించి ప్రసంగించారు. ఎంతో మంది త్యాగాల వల్లే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన అమరులకు నివాళులు అర్పిస్తున్నట్లు చెప్పారు. ఆపరేషన్ సింధూర్ హీరోలకు మోదీ సెల్యూట్ చేశారు. పహల్గాంలో భార్య కళ్లముందే భర్తలను చంపారన్నారు. ఆపరేషన్ సింధూర్‌తో ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపామన్న ప్రధాని.. సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చినట్లు తెలిపారు. యుద్ధతంత్రాలు, వ్యూహాలు వాళ్లే సిద్ధం చేసుకున్నారని తెలిపారు. 22 నిమిషాల్లోనే ఉగ్రస్థావరాలు ధ్వంసం చేశామని అన్నారు. “ఉగ్రవాదులు, ఉగ్రవాదులను పెంచి పోషించేవాళ్లు ఇదే నా వార్నింగ్. ఎవరినీ వదిలిపెట్టేదిలేదు.. ఉపేక్షించేదిలేదు. పహల్గామ్‌లో క్రూరహత్యలను యావత్ ప్రపంచం చూసింది. ఐకమత్యం శక్తి ఎలా ఉంటుందో ఈ దేశం చాటిచెప్పింది. ‘ఆపరేషన్ సింధూర్’తో మన సామర్థ్యం ఏమిటో ప్రపంచమంతటికీ తెలిసింది” అని మోదీ అన్నారు.

అణుబాంబులకు భయపడంఅణుబాంబు బెదిరింపులకు భారత్ భయపడదని మోదీ అన్నారు. అది గతంలో నడించిందని.. ఇప్పుడు అటువంటి బ్లాక్‌మెయిల్స్‌కు భారత్ భయపడే ప్రసక్తే లేదని పరోక్షంగా పాక్ ఆర్మీ చీఫ్‌కు మోదీ కౌంటర్ ఇచ్చారు. ఉగ్రవాదం మానవాళి మనుగడే ముప్పు అని వ్యాఖ్యానించారు. సింధూ నీళ్లు కేవలం మన దేశ రైతులకు మాత్రమేనని తేల్చి చెప్పారు. ఎప్పటికీ నీరు, రక్తం కలిసి ప్రవహించవని అన్నారు. “ సింధూ నది విషయంలో మరో మాట లేదు. వాటిని పాక్ కు ఇచ్చే ప్రసక్తే లేదు. దేశంలో నీటి కొరత ఉన్న ప్రాంతాలకు ఆ నీటిని తరలిస్తాం. సింధూ నదిపై సంపూర్ణ అధికారం భారత్‌దే. దీనిపై ఎప్పటికీ చర్చలు జరిపేది లేదు” అని మోదీ స్పషం చేశారు.

# జాతీయ జెండాను ఆవిష్కరించిన మంత్రి కొండ సురేఖ





**హనుమకొండ ఆగస్టు 15 నమస్తే హైదరాబాద్** హనుమకొండ జిల్లా కేంద్రం పోలీస్ పరేడ్ మైదానంలో గురువారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ దర్మాదా య శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్యతిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి పుర ప్రముఖులను, స్వాతంత్ర్య సమరయోధులను, అధికార అనధికారులను కలిసి స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందించారు. అనంతరం వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని తెలిపేలా ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను మంత్రి తిలకించి వివరాలను తెలుసుకున్నారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు దేశ భక్తిని నింపుకుని జాతీయ స్ఫూర్తి పెంపొందేలా ఆకట్టుకునే రీతిలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఆహుతుల మన్ననలు అందుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులను ముఖ్య అతిథి మంత్రి, జిల్లా కలెక్టర్, పోలీసు కమీషనర్, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

# సామాన్యులకు డబుల్ దీపావళి.. మోదీ ఇండిపెండెన్స్ డే గిఫ్ట్..



దేశ యువతకు ప్రధాని నరేంద్ర మోదీ గుడ్ న్యూస్ తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం నాడు కొత్త పథకానికి శ్రీకారం చుట్టారు. యువత కోసం రూ.లక్ష కోట్లతో కొత్త పథకం ప్రారంభించారు. దీనికి ప్రధాన మంత్రి వికసిత్ భారత్ యోజన అని పేరు పెట్టినట్లు చెప్పారు. కొత్తగా ఉద్యోగంలో చేరిన యువతకు రూ.15వేలు అందించనున్నట్లు తెలిపారు.

# బి సి గురుకుల పాఠశాల లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




**ఘనపూర్ ఆగస్ట్ 15 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఘనపూర్ బీసీ గురుకుల పాఠశాల (మల్కాజిగిరి)లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. వేడుకల్లో భాగంగా ఘనపూర్ గ్రామంలో పిల్లలచే ర్యాలీ నిర్వహించి ప్రతి ఒక్కరికి స్వాతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మెహతా, గురుకుల పాఠశాల సిబ్బంది, పిల్లలు పాల్గొన్నారు.

# సినిమా



## త్రివిక్రమ్ డైరెక్షన్‌లో ఆ స్టార్ హీరో..

డైరెక్టర్ త్రివిక్రమ్ సినిమాలకు ఉన్న క్రేజ్ గురించి చెప్పక్కర్లేదు. చివరగా మహేష్ బాబుతో కలిసి గుంటూరు కారం సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నారు గురూజీ. వీరిద్దరి కాంబోలో వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం సాధించింది. ఆ తర్వాత మహేష్.. డైరెక్టర్ రాజమౌళితో కలిసి %ూావీదీ% 29 మూవీ చేస్తుండగా.. త్రివిక్రమ్ మాత్రం మరో ప్రాజెక్ట్ అనౌన్స్ చేయలేదు. దీంతో త్రివిక్రమ్ నెక్స్ట్ ఎవరితో సినిమా చేయబోతున్నారనే క్యూరియాసిటీ నెలకొంది. కొన్ని రోజులుగా త్రివిక్రమ్ అప్ కమింగ్ మూవీ గురించి అనేక విషయాలు నెట్టింట వైరలవుతున్నాయి. అల్లు అర్జున్, ఎన్టీఆర్ ఇలా చాలా మంది తారల పేర్లు తెరపైకి వచ్చాయి. తాజాగా గురూజీ కొత్త సినిమా పూజా కార్యక్రమాలతో ప్రారంభమయ్యింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురూజీ కొత్త ప్రాజెక్ట్ పట్టాలెక్కింది.త్రివిక్రమ్ దర్శకత్వం వహిస్తోన్న కొత్త సినిమాలో నటించబోయే స్టార్ హీరో మరెవరో కాదండి.. విక్టరీ వెంకటేశ్. ఇటీవలే సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నారు వెంకటేశ్. ఈ మూవీ ఏకంగా రూ.300 కోట్లకు పైగా వసూల్లు రాబట్టి రికార్డ్ క్రియేట్ చేసింది. ఇక ఇప్పుడు తన నెక్స్ట్ సినిమా త్రివిక్రమ్ తో కలిసి చేయబోతున్నారు. ఈరోజు (ఆగస్ట్ 15న) స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పూజా కార్యక్రమం నిర్వహిస్తూ అధికారికంగా ప్రకటించారు. నిర్మాత రాధకృష్ణ నిర్మాణంలో హారికా అండ్ హాసినీ క్రియేషన్స్ బ్యానర్ పై నిర్మించనున్నారు.వీరిద్దరి కాంబోలో రాబోతున్న సినిమా ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా ఉండనున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే ఈ మూవీ షూటింగ్ స్టార్ట్ కానుందని సమాచారం. గతంలో వీరిద్దరి కాంబోలో నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి సినిమాలు వచ్చాయి. ఇక ఇప్పుడు మరోసారి వీరి కాంబో రిపీట్ కాబోతుండడంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. వచ్చే ఏడాది ఈ సినిమా రిలీజ్ కానున్నట్లు తెలుస్తోంది.



## చింతపండు కీళ్ల నొప్పులకు మంచిదేనా..?

చింతపండులో ప్రోటీన్, ఫైబర్, కార్బోహైడ్రేట్స్ తో పాటు మెగ్నీషియం, పొటాషియం లాంటి ముఖ్యమైన ఖనిజాలు చాలా ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్ యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉండటం వలన ఇది ఆరోగ్యానికి ఉపయోగకరంగా ఉంటుంది. చింతపండు గింజలను వేయించి పొడి చేసి సూప్, స్మూతీలు, సాస్ లలో కలిపి తీసుకోవచ్చు. అలాగే ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది.

ఆర్థరైటిస్‌పై ప్రభావం

చింతపండు విటమిన్ %జ% ఎక్కువగా కలిగి ఉండటం వలన శరీర రోగనిరోధక శక్తి పెరగడానికి సాయపడుతుంది. కొన్ని సహజ చికిత్సల్లో చింతపండు ఉపయోగపడుతుందని భావిస్తున్నప్పటికీ.. దీని ప్రభావం ఎంత అని నిర్ధారించడానికి ఇంకా ఎక్కువ పరిశోధనలు అవసరం. కాబట్టి దీన్ని ప్రధాన చికిత్సగా కాకుండా.. కేవలం సహాయపడే ఆహారంగా మాత్రమే చూడటం మంచిది.

సైడ్ ఎఫెక్ట్స్

చింతపండు ఆరోగ్యానికి మంచిదే అయినప్పటికీ.. కొన్ని సందర్భాల్లో జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. లేదంటే ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది.

రక్తం పలుచబరిచే మందులు (%దీశ్రీశీీస ఎ్త్రఱఅఅవతీం%) వాడేవారు.. మీరు ఇలాంటి మందులు వాడుతున్నట్లయితే చింతపండును ఎక్కువగా తినకూడదు. ఎందుకంటే చింతపండు ఈ మందుల ప్రభావాన్ని పెంచవచ్చు. దీని వల్ల రక్తం పలుచబడి, రక్తస్రావం అయ్యే ప్రమాదం పెరుగుతుంది.

అలర్జీలు ఉన్నవారు.. కొందరికి చింతపండు తింటే అలర్జీ వస్తుంది. అలాంటి వారు పూర్తిగా చింతపండును మానేయాలి. ఎందుకంటే ఇది ఒంటిపై దద్దుర్లు, వాంతులు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి సమస్యలకు దారితీస్తుంది.

ఎక్కువగా తింటే.. చింతపండును మితంగా తింటే మంచిదే కానీ అతిగా తింటే వికారం, వాంతులు, కడుపు నొప్పి, విరేచనాలు రావచ్చు. కాబట్టి రోజువారీ ఆహారంలో తగినంత మోతాదులోనే తీసుకోవడం మంచిది.

గుర్తుంచుకోండి ఏదైనా ఆరోగ్య సమస్యలకు మందులు వాడుతున్నప్పుడు.. మీ డైట్‌లో ఏవైనా మార్పులు చేసే ముందు తప్పకుండా డాక్టర్ సలహా తీసుకోవాలి.

చింతపండు ఆరోగ్యానికి ఉపయోగకరమైన ఇతర పోషకాలు ఇస్తుంది. ప్రాసెస్ చేసిన చింతపండు ఉత్పత్తుల కంటే తాజా చింతపండు మంచిది. ఎందుకంటే ప్రాసెస్ చేసిన వాటిలో ఎక్కువ సోడియం ఉంటుంది. రోజూవారీ ఆహారంలో చింతపండును కొద్దిగా చేర్చడం ద్వారా దాని లాభాలు పొందవచ్చు. కానీ ముఖ్యంగా యాంటీ-డిప్రెసెంట్ లేదా ఇతర మందులు తీసుకుంటున్నవారు మొదట డాక్టర్ సలహా తీసుకోవడం అవసరం.



## కాఫీ అలవాటు ఉన్నవారికి షాకింగ్ న్యూస్..

కాఫీ చాలా మందికి ఇష్టమైన డ్రింక్. కానీ కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నవారు కాఫీ తాగడం మానుకోవడమే మంచిది. కాఫీలో ఉండే కెఫీన్ వల్ల కొన్ని దుష్ప్రభావాలు కలుగుతాయి. అవేంటో ఎవరు జాగ్రత్తగా ఉండాలో ఇప్పుడు మనం వివరంగా తెలుసుకుందాం.

కాఫీ వల్ల కలిగే దుష్ప్రభావాలు

నిద్రలేమి.. కెఫీన్ నిద్రను ప్రభావితం చేస్తుంది. ముఖ్యంగా సాయంత్రం లేదా రాత్రి పూట కాఫీ తాగితే నిద్ర పట్టడం కష్టమవుతుంది.

ఆందోళన, వణుకు.. ఎక్కువ కెఫీన్ తీసుకోవడం వల్ల నాడీ వ్యవస్థ ఉత్తేజితమై ఆందోళన, చిరాకు, చేతులు వణకడం వంటివి జరగవచ్చు.

జీర్ణ సమస్యలు.. కాఫీలోని ఆమ్ల గుణం వల్ల ఖాళీ కడుపుతో తాగితే కడుపులో మంట, ఎసిడిటీ, గ్యాస్, అజీర్తి వంటి సమస్యలు రావచ్చు. ఇది అల్సర్స్ లేదా పేగు రుగ్మతలకు కూడా దారితీసే అవకాశం ఉంది.

గుండె వేగం పెరగడం.. గుండె జబ్బులు ఉన్నవారిలో కాఫీ వల్ల గుండె వేగం పెరుగుతుంది. ఇది ప్రమాదకరం.

ఎవరూ కాఫీకి దూరంగా ఉండాలి..?

గర్భిణీలు.. రోజుకు 200 మిల్లీగ్రాముల కంటే ఎక్కువ కెఫీన్ తీసుకోవడం వల్ల పుట్టబోయే శిశువు బరువు తక్కువగా ఉండటం. నెలలు నిండకుండా ప్రసవం లేదా గర్భస్రావం జరిగే ప్రమాదం ఉంటుంది.

గుండె జబ్బులు ఉన్నవారు.. అధిక రక్తపోటు, అరిథ్మియా (%ూతీతీష్ట్రవ్ష్ట్రఎఱు%) లేదా ఇతర గుండె జబ్బులు ఉన్నవారు కాఫీ తాగే ముందు డాక్టర్ సలహా తీసుకోవడం తప్పనిసరి.

ఎముకలు బలహీనంగా ఉన్నవారు.. ఆస్టియోపొరోసిస్ వంటి సమస్యలు ఉన్నవారు కాఫీకి దూరంగా ఉండాలి. కెఫీన్ శరీరంలో కాల్షియం శోషణను అడ్డుకుంటుంది. దీని వల్ల ఎముకలు మరింత బలహీనంగా మారవచ్చు.

అసిడిటీ, గ్యాస్ట్రిక్ సమస్యలు ఉన్నవారు.. ఖాళీ కడుపుతో కాఫీ తాగితే ఎసిడిటీ, కడుపులో మంట, అల్సర్స్ వంటి సమస్యలు మరింత తీవ్రమవుతాయి.

నిద్రలేమి, ఆందోళనతో బాధపడేవారు.. కెఫీన్ ఈ సమస్యలను మరింత పెంచుతుంది. కాఫీని పూర్తిగా మానేయాల్సిన అవసరం లేదు. కానీ ఆరోగ్య సమస్యలు ఉన్నవారు డాక్టర్ సలహా తీసుకోవడం, కాఫీని మితంగా తాగడం మంచిది. అలాగే సాయంత్రం తర్వాత కాఫీ తాగకుండా ఉండటం వల్ల నిద్ర సమస్యలు రాకుండా చూసుకోవచ్చు.






## ఐపీఎల్ లో అదరగొట్టినా.. ఆసియా కప్‌లో ఆ ముగ్గురికి చోటు కష్టమే

ఐపీఎల్ అనేది ఎప్పుడూ భారత జట్టులో స్థానం కోసం ఆటగాళ్లకు ఒక వేదికగా నిలుస్తుంది. ఐపీఎల్‌లో అద్భుతంగా రాణిస్తే జాతీయ జట్టులో చోటు దక్కించుకోవడం సులభం. అయితే, ఆసియా కప్ 2025కి ఈ సూత్రం పనిచేయడం కష్టంగా మారింది. ఈ టోర్నమెంట్ భారత్-వెస్టిండీస్ టెస్ట్ సిరీస్‌కు కొన్ని రోజుల ముందుగానే జరగడం వల్ల, ఆటగాళ్ల వర్క్ లోడ్, ఫార్మాట్‌కు తగిన వ్యూహాలు, టీం మేనేజ్మెంట్ వంటి అంశాలను సెలెక్టర్లు జాగ్రత్తగా పరిశీలిస్తున్నారు. దీనితో ఐపీఎల్ 2025లో టాప్ పర్ఫార్మర్స్ కూడా ఈసారి భారత జట్టులో చోటు కోల్పోయే ప్రమాదం ఉంది.సాధారణ పరిస్థితుల్లో బుమ్రా వంటి ఆటగాడిని టీ20 జట్టు నుండి పక్కన పెట్టడం అసాధ్యం. అయితే, ఆసియా కప్ తర్వాత వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్ ఉన్నందున, సెలెక్టర్లు అతని వర్క్ లోడ్ తగ్గించి, టెస్ట్ మ్యాచ్‌లకు ప్రాధాన్యత ఇవ్వాలని భావిస్తున్నారు. టెస్ట్ క్రికెట్‌లో అతని ప్రాధాన్యత, రాబోయే హోమ్-అండ్-అవే సీజన్‌ల దృష్ట్యా, అతనికి విశ్రాంతి ఇవ్వాలని నిర్ణయం తీసుకోవచ్చు. అంతేకాకుండా, బుమ్రా లేనప్పటికీ భారత్ వన్డే ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచింది.

శ్రేయాస్ అయ్యర్

శ్రేయాస్ అయ్యర్ ఐపీఎల్ 2025లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచి, 650 పరుగులు చేసి తన జట్టును విజయపథంలో నడిపించారు. 2023 వన్డే ప్రపంచ కప్ నుంచి 2025 ఛాంపియన్స్ ట్రోఫీ వరకు అతను జట్టుకు మ్యాచ్ విన్నర్‌గా నిలిచారు. ఐపీఎల్‌లో అతను తన సామర్థ్యాన్ని మరోసారి రుజువు చేసుకున్నారు. కానీ, ఇప్పుడు జట్టులో సంజు శాంసన్, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ వంటి ఆటగాళ్లు ఉండటంతో అయ్యర్‌కు చోటు దక్కడం కష్టం కావచ్చు.

కేఎల్ రాహుల్

కేఎల్ రాహుల్ ఢిల్లీ క్యాపిటల్స్ తరపున అరంగేట్రం చేసిన మొదటి సీజన్‌లోనే 13 మ్యాచ్‌లలో 149.72 స్ట్రైక్ రేట్‌తో 539 పరుగులు సాధించారు. అతని నిలకడగా రాణిస్తున్నప్పటికీ టీ20 ఫార్మాట్‌లో సంజు శాంసన్, ధ్రువ్ జురెల్ వంటి యువ వికెట్ కీపర్-బ్యాట్స్‌మెన్‌లకు సెలెక్టర్లు ప్రాధాన్యత ఇస్తున్నట్లు కనిపిస్తోంది. రాహుల్ తన చివరి టీ20 మ్యాచ్ 2022 ప్రపంచ కప్ సెమీఫైనల్‌లో ఆడారు. ఇటీవలి కాలంలో అతన్ని జట్టులో తీసుకోకపోవడం, టీ20లో మరింత దూకుడుగా ఉండే టాప్ ఆర్డర్‌కు సెలెక్టర్లు మొగ్గు చూపుతున్నారని స్పష్టం చేస్తుంది.




Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..